

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై 14, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 2863 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 28.280 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 375, పెన్నా డెల్టాకు 1900, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 91.086 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త** కావలి పట్టణ గ్రామదేవత శ్రీ కలుగోళశాంభవిదేవి ఆలయ ప్రాంగణంలో ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు అత్యంత వైభవంగా గణేష్ ఉత్సవ కమిటి ఛైర్మన్, రాష్ట్రతెలుగుదేశంపార్టీ కార్యదర్శి, మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మానస సెంటర్ గణేష్ ఉత్సవ కమిటివారు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని నెంబర్ వన్ రూరల్ సమిష్టి కృషి ఫలితమే



**నెల్లూరు రూరల్, జులై 14, ప్రభాతవార్త** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా సాగుతోంది. ఇంటింటికి టీడీపీలో రూరల్ నియోజకవర్గం రాష్ట్రంలోనే తొలిస్థానంలో నిలిచింది. ప్రతి కార్యకర్త క్షేత్రస్తాయిలో ఇంటింటికి తిరిగారు. రూరల్ నియోజకవర్గ కుటుంబ సభ్యుల సమిష్ట కష్టానికి ప్రతిఫలం ఇది రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా దిగజారినా కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని మరువలేదు నేడు ప్రపంచ మంతా తెలుగువాళ్లు కంప్యూటర్ రంగంలో ముందున్నారంటే.. చంద్రబాబు నాయుడు ముందు చూపే కారణం నేడు క్వాంటం వ్యాలీ అని చంద్రబాబు అంటున్నారు. రానున్న మూడు తరాలకు క్వాంటం వ్యాలీ ఉపయోగపడుతుంది రూరల్ నియోజకవర్గంలో కూటమి నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజా సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకు సాగాలి ప్రజల్లో ఉండే కార్యకర్త, మాత్రమే నాయకుడిగా నిలుస్తారు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మేము అందుబాటులో ఉంటాం ప్రజల్లో తిరగాలి నాయకులుగా ఎదగాలి కేవలం మాటలు మాత్రమే చెబితే సరిపోదు కష్టపడి పనిచేసేవారిని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం గుర్తిస్తుంది. కార్యకర్తల భావన, శ్రమ తెలిసిన వ్యక్తిగా నిరంతర విద్యార్థిగా ఉంటాను నిరంతరం ప్రజల్లో ఉందాం కష్టపడి పనిచేద్దాం పనిచేయాలనే తపన ఉండేవారికి అవకాశం ఇచ్చి ప్రోత్సహిస్తా త్వరలో రెండవ విడత భారీ ఎత్తున అభివృద్ధి చేపట్టనున్నాం కార్యకర్తల ఆనందం, సంతోషం నాకు ఎంతో ముఖ్యం కార్యకర్తల సహకారం, ప్రజల ఆశీస్సులతోనే ఈ స్థాయిలో ఉన్నాం రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పని చేద్దామని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## క్షేత్రస్థాయిలో బి.ఎల్.ఓ లు క్రియాశీలకంగా పనిచేయాలి




**నెల్లూరు కార్పొరేషన్, జులై 14 ప్రభాతవార్త** : ఎన్నికల నిర్వహణలో బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని నెల్లూరు సిటీ నియోజకవర్గం (117) ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అదికారి వై.ఓ. నందన్ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని బి.ఎల్.ఓ లకు నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణకు కమిషనర్ హాజరై బి.ఎల్.ఓ లతో మాట్లాడుతూ ఈ.సి.ఐ. ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బి.ఎల్.ఓ లు అందరికి రెండవ రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలోని 50 మంది బి.ఎల్.ఓ లకు శిక్షణ అందించామని తెలిపారు. శిక్షణలో అధికారులు తెలియజేసిన వాటిని శ్రద్ధగా విని, ఖచ్చితంగా ఆచరించాలని కమిషనర్ బి.ఎల్.ఓ లకు సూచించారు. బి.ఎల్.ఓ లకు ఎలాంటి సమస్యలున్నా, అనుమానాలున్నా తనతో పాటు, సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ షేక్ షఫీ మాలిక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దుర్వినియోగం అరికట్టండి



**నెల్లూరు కలెక్టరేట్, జులై 14, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో యూరియా దుర్వినియోగాన్ని అరికట్టాలని బిజెపి నాయకులు మిడతల రమేష్ సోమవారం తిక్కన భవన్లో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల ఎకరాలలో వరి సాగు జరుగుతుందన్నారు. ప్రభుత్వం 42 వేల టన్నుల యూరియాను రైతులకు అందించిందన్నారు. ఈ వ్యవసాయ సీజన్‌కు వినియోగం తర్వాత తదుపరి సీజన్‌కు కూడా యూరియా అందుబాటులో ఉంటుంది. సబ్సిడీ ద్వారా యూరియా అందుబాటులో ఉందని లక్ష ఎకరాలలో జామాయిల్ సరుగుడు టేకు చెట్లకు యూరియా వినియోగిస్తున్నారు. ఈ చెట్లకు అనవసరంగా యూరియా వినియోగం చేయడం వలన యూరియా దుర్వినియోగం అవుతోంది. పశువుల పచ్చి గడ్డికి 30 వేల ఎకరాలలో యూరియా ఉపయోగించారు. ఉద్యానవన పంటలు పూలు పండ్లు కూరగాయలు అన్నింటికి యూరియా వినియోగిస్తున్నారు. ఎకరాకు రెండున్నర బస్తాల యూరియా వాడాల్సి ఉంటే ఐదారు బస్తాలు ఉద్యానవన పంటలు మినహాయిస్తే ఒకటిన్నర లక్ష ఎకరాలలో అవసరం లేకున్నా యూరియా వినియోగం ద్వారా దుర్వినియోగం జరుగుతోందన్నారు. యూరియా నిల్వలు పక్కదోవ పట్టకుండా వ్యవసాయ రెవెన్యూ పోలీస్ వ్యవస్థలు సమిష్టిగా కృషి చేసి యూరియా దుర్వినియోగాన్ని అరికట్టాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రఘురామయ్య నగేష్, లక్ష్మణరావు, నారాయణరావు, ఏవి సుబ్బయ్య, ఆదినారాయణ, ఓజిలి సుధాకర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వేదికకు 555 అర్జీలు

### - పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి.. - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 14, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 555 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 555 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 215, మున్సిపల్ శాఖకు సంబంధించి 43, సర్వేకు 48, పంచాయతీ రాజ్ శాఖకు 53, పోలీసు శాఖకు 52, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలను ప్రోత్సహించే విధంగా పీ4

### - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులకు ఆదేశం

**నెల్లూరు కలెక్టరేట్, జులై 14, ప్రభాతవార్త** పి4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం)లో కేవలం ఆర్థిక అంశాలు మాత్రమే కాకుండా బంగారు కుటుంబాలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో పి4 కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగాలు కనీసం 500 మందిని మరియు పెద్ద శాఖలు అయినటువంటి డి ఆర్ డి ఏ, పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాల శాఖ, ఏపీ ఎస్పీడీసీఎల్, పరిశ్రమల శాఖ మరియు జిల్లా విద్యాశాఖ తదితర శాఖలు వారి వారి పరిధిలో కనీసం రెండువేల పైచిలుకు మార్గదర్శులను, 4,5 రోజుల లోపల గుర్తించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మంది మార్గదర్శులను నియమించవలసి ఉన్నదని అదేవిధంగా జిల్లాపరంగా 50000 నుంచి 60000 మందిని నియమించాలన్నారు. రానున్న మూడు నాలుగు రోజులలో అన్ని శాఖలు తమ పరిధిలో మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిక తర్వాత బంగారు కుటుంబాల విషయంలో ఆర్థికేతర అంశాలతో పాటు వారిని మోటివేట్ చేసి పైకి ఎదిగేలా అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలన్నారు. ఆర్థిక అంశాలు వరకు లిమిట్ కాకూడదని ఆయన సూచించారు. ఈ ప్రక్రియను ఒక క్యాంపెయిన్ మోడల్ లో చేపట్టాలన్నారు. ఇది ఒక సుదీర్ఘమైన ప్రక్రియ అని ఒక రోజుతో తీర్చలేనిదని ఆయా కుటుంబాలకు అవసరమైన చర్యలు చేపట్టాలి అన్నారు. అన్ని శాఖలు పి4 కార్యక్రమ విధానంపై దృష్టి సారించాలన్నారు. అవసరమైన చోట స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని అదేవిధంగా సహాయం పొందుతున్న వారి వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలి అన్నారు. చేసే సహాయ కార్యక్రమాలు మల్టిపుల్ మెథడాలజీ లో ఉన్నాయన్నారు. పి4 విధానం అమలులో ఆయా శాఖలు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని తగనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**కోవూరు జులై 14 ప్రభాతవార్త** : జిల్లాలోని రైతాంగం యూరియా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి తెలిపారు. కోవూరులోని పడుగుపాడు రైల్వే స్టేషన్‌లో సోమవారం యార్డుకు వచ్చిన యూరియా వ్యాగన్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం పడుగుపాడు రేఖ పాయింట్ ద్వారా ఎన్ఎఫ్‌సీఎల్ యూరియా 1850 మెట్రిక్ టన్నులు జిల్లాకు రావడం, అందులో ప్రైవేట్ డీలర్లు ద్వారా 850 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్ ద్వారా 1000 మెట్రిక్ టన్నులు సొసైటీల ద్వారా , రైతు సేవా కేంద్రం ద్వారా పంపిణీకి సిద్ధం చేయడం జరిగింది. రైతులు ఎకరాకు ఐదు నుంచి ఆరు బస్తాలు యూరియా వాడడం వలన తెగులు సోకే అవకాశం ఉంది. రైతులు ఎరువుల వాడకం విషయంలో తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. చిరుపొట్ట దశలో తప్పనిసరిగా ఎకరాకు 25 కిలోల పొటాష్‌ను రైతులు వాడాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువుల వాడకం విషయాలను ఎప్పటికప్పుడు నివేదికల ద్వారా ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలకు 47588 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా.. 32714మెట్రిక్ టన్నుల యూరియా ఏప్రిల్ నుంచి రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత , తదితరులు ఉన్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**వింజమూరు, జులై 14, ప్రభాతవార్త** వింజమూరు తహశీల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మాణం అవుతున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అందులో భాగంగానే వింజమూరులో నిర్మాణం అవుతున్న అన్నా క్యాంటీన్ భవనం త్వరలో పూర్తి చేసుకుని ఉపయోగంలోకి రానుందని తెలిపారు. ఈ నిర్మాణం పూర్తి కాగానే అనేక మంది పేద ప్రజలకు కార్మికులకు మూడు పూటలా భోజనం వసతి కల్పించేందుకు వీలవుతుందని తెలిపారు. పేదవానికి గుప్పెడు మెతుకులు అందిస్తే ఎంతో పుణ్యం అని ఆ పుణ్యకార్యంగా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు వీటిపై దృష్టి సారించారన్నారు. ఈ క్యాంటీన్లను పారదర్శకంగా నిర్వహించే పేద ప్రజలకు కార్మికులకు పెట్టే విధంగా నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు చల్లా శ్రీనివాసులు యాదవ్, ఆనంగి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, గురజాల వాసు నాయుడు, ఎమ్మెస్ నాయుడు, కేవీస్ నాయుడు, తిరుపతి ఆచారి, పి.మాల్యాద్రి, డి.శ్రీనివాసులురెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రసన్న కుమార్‌రెడ్డి రాజకీయాల్లోకి మీ కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి ఉంటే వారిని ఎవరైనా దూషిస్తే నువ్వు చూస్తూ ఊరుకుంటావా : డిప్యూటీ మేయర్ రూప్ కుమార్

**నెల్లూరు, జులై 14, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇదే ప్రసన్న కుమార్‌రెడ్డి తల్లి లేదా శ్రీమతి రాజకీయాల్లోకి వచ్చి ంటే ఈ పైసలన్న మాట్లాడినట్లు కొంత మంది వెదవలు మాట్లాడి ఉంటే నువ్వు తట్టుకునే వాడివా. ఆయన పక్కన ఇంకొక వ్యక్తి నెల్లూరు మంగళం శీను అలియాస్ అనిల్ కుమార్ ఏం మాట్లాడలేదు. ప్రసన్న అన్న కొద్దిగా మాట్లాడాడు. నిన్ను కూడా అడుగుతున్నా నా రక్త సంబంధీకుడివి కాబట్టి అడుగుతున్నా మా వదినను క్షమించమని కోరుకుంటూ వాళ్లు రాజకీయాల్లోకి వచ్చి ఉంటే ఎవరైనా పనికి మాలిన వెదవ మా వదిన గురించి వాళ్ళ ఇంట్లో వాళ్ల గురించి మాట్లాడి ఉంటే నువ్వు ఒప్పుకుంటావా నువ్వు ఒప్పుకునే వాడివేమో గాని నాలాగా ఒంట్లో నెత్తురో, చీమో ఉన్న వాడైతే ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లోనే కాకుండా రాష్ట్ర రాజకయాల్లో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులే కాకుండా చిన్న స్థాయి గ్రామ సర్పంచ్, వార్డు మెంబరు కూడా రాజకీయాల్లో ఉండే మహిళలను కాదు సగటు మహిళలను కూడా మాట్లాడడానికి ఆలోచన చేసే పరిస్థితి ఉన్నటువంటి ఈ రోజుల్లో ఒక పబ్లిక్ మీటింగ్లో సిగ్గు లేకుండా దాన్ని సమర్ధించుకుంటూ కొంత మంది పనికి మాలిన వెదవల పక్కన కూర్చొన్న ఈ ప్రసన్న కుమార్‌రెడ్డి ఇతని క్యారెక్టర్ గురించి నెల్లూరు జిల్లా ప్రజలందరికి తెలుసన్నారు. అవసరమైతే డబ్బుల కోసం కాళ్లు కూడా పట్టుకునే రకమన్నారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత తమ్ముణ్ణి కూడా అనరాని మాటలను అంటాడు అన్నారు. మాటకు ముందు నల్లపురెడ్డి కుటుంబం ఆరు సార్లు శాసనసభ్యుడు మాజీ మంత్రి అని మాట్లాడుతున్నారే. ఆరు సార్లు శాసనసభ్యుడు అయినటువంటి ఈ వ్యక్తి, నలపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కడుపున పుట్టినటువంటి ఈ వ్యక్తి వరసకి సోదరి అయినటువంటి ఒక మహిళ శాసనసభ్యురాలు గురించి అనేక సందర్భాల్లో ప్రశాంతమ్మ దేహి అని మార్లు డబ్బులు తీసుకోలేదా అని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతమ్మని పుణ్య దంపతులని చెప్పి వారిరువురికి అనేక రకాల పూజా కార్యక్రమాలు దైవ కార్యక్రమాలు చేసిన ఈ ప్రశ్న కుమార్‌రెడ్డే ఇదేనా నువ్వు నేర్చుకుంది అని అన్నారు. ప్రశాంతమ్మ రాజకీయాలకి కొత్త నువ్వు నా లాగా పనికి మాలిన మాటలు ఎట్లా మాట్లాడాలా నాలాగా వెదవ పనులు ఎట్లా చేయాల, నాలాగా కమీషన్లు ఎట్లా తీసుకోవాలా అని మా ప్రశాంతమ్మ నేర్చుకోవాలా, తోడబుట్టిన తమ్ముడిని నీ దైవమైనటువంటి కోటమ్మ దేవస్థానానికి పోయి, మీడియా మిత్రుల సాక్షిగా టెంకాయ కొట్టి నాకు నా తమ్ముళ్ళకి నా కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదని చెప్పి నీచ చరిత్ర కలిగిన నువ్వు, మళ్లీ ఎన్నికలు వచ్చాయి వాళ్ళ అవసరం నీకు ఉందని చెప్పి మరలా కోటమ్మ గుడికి వెళ్లి అమ్మ నన్ను క్షమించు మరలా నా తమ్ముళ్ళను దగ్గర తీసుకుంటా అని చెప్పింది నువ్వు కాదా ఇది నేను చెప్పిన మాట కాదు అసలు ప్రశాంతమ్మ నీ గురించి ఏం మాట్లాడారు. నువ్వు అంత ఆవేశ పడిపోయి వ్యక్తిగత దూషణలకు దిగాల్సినటువంటి దారుణమైన మాటలు ఏమి మట్లాడలేదే ప్రశాంతమ్మ పర్సంటేజ్ ప్రసన్న అని, ప్రతి పనికి నువ్వు పర్సంటేజ్ తీసుకుంటావు అని మాట్లాడారు. దానికి తిరిగి ఏమైనా సమాధానం చెప్పాలి అనుకుంటే చెప్పు, రాజకీయాల్లో విమర్శలు తట్టుకోలేని నువ్వు ఆరుసార్లు శాసనసభ్యుడుగా గతంలో కూడా మీడియా సంస్థల చైర్మన్లను ఎలా పడితే అలా మట్లాడావు అన్నారు. ఈయన నమస్కారం గురించి, నెల్లూరు జిల్లా రాజకీయాల గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మీడియా మిత్రుల సాక్షిగా ఇప్పుడు చెప్పబోయే విషయం మీకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. నా దగ్గరికి ప్రసన్న కుమార్‌రెడ్డికి భాగా ముఖ్యమైనటువంటి వ్యక్తి నా దగ్గరకు వచ్చి రూప్ నీతో ఒక మాట మాట్లాడాలి అంటే అతని దగ్గరికి వెళ్లా అతని మాటల్లో దాదాపు ప్రసన్న కుమార్‌రెడ్డి 50 లక్షల వరకు నష్టపోయాడని ఒక సారి ప్రశాంతమ్మతో మాట్లాడి కోటి రూపాయలు ఇప్పించాలని నల్లపురెడ్డి మనిషి నా దగ్గరకు వచ్చి నన్ను అడగడం జరిగిందన్నారు. ఇది మీ చరిత్ర అని అన్నారు. హైదరాబాద్‌లో ఈయనకున్న ఇల్లు ఒక సారి చూసి రండి ఎక్కడి నుంచి వచ్చాయి ఇతనికి ఇంత డబ్బు అని ప్రసన్నను ప్రశ్నించారు. ఏమి వ్యాపారం చేసి సంపాదించావు అని అన్నారు. పర్సంటేజీ తీసుకున్నావు అని మాట్లాడిన దానికి చెల్లెలి వరసైనటువంటి ఒక మహిళ శాసనసభ్యురాలిని శత్రువు సైతం మాట్లాడని విధంగా మాట్లాడిందే కాక దాన్ని సమర్ధించుకుంటూ పనికిమాలిన వెధవల్ని కొంత మందిని పక్కన పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నావని ఇది మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎంతో మంది దగ్గర మా ప్రసన్న అప్పుగా డబ్బు తీసుకున్నాడు. అప్పు తీసుకోవడం తప్పు కాదు అప్పు తీసుకొని ఎగ్గొట్టడం తప్పని అన్నారు. చిన్న ఉదాహరణ చెప్తున్నాను గతంలో వసంతరావు అని బుచ్చిలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నాడు. బుచ్చి బై ఎలక్షన్ వచ్చాయి సార్ ఎన్నికలు జరుగుతున్నాయి డబ్బులు అవసరం ఎన్నికలు అయిపోగానే ఇచ్చేస్తాను పది లక్షలు అవసరమని అతని దగ్గర తీసుకున్నాడు. ప్రభుత్వ జీతభత్యాల మీద ఉండే అధికారి ఒక శాసనసభ్యుడు అడిగాడు అని చెప్పి పది లక్షలు ఇచ్చాడు. పదేళ్ల ప్రసన్న కుమార్‌రెడ్డి చుట్టూ తిరగాడన్నారు. ఆ సంబంధిత అధికారి నా దగ్గరకు వచ్చి నాకు డబ్బులు ఇప్పించమని ప్రాధేయపడిన సందర్భాలు చాలా సార్లు ఉన్నాయని అన్నారు. ఇటువంటి బాధితులు అనేక మంది ఉన్నారని అన్నారు. ఆఖరికి ఆదాల ప్రభాకర్‌రెడ్డి దగ్గర కూడా ఇంటి కాగితాలు పెట్టి అప్పు తీసుకొని ఉన్నాడన్నారు. మరి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కి నిజమైన పత్రాలు ఇచ్చాడో లేదో కలర్ జిరాక్స్ ఇచ్చాడో ఆయనకే తెలియాలి అన్నారు. నెల్లూరు జిల్లాలో అందరూ అనుకుంటూ ఉంటారు ప్రసన్న కుమార్‌రెడ్డి దగ్గర ఏ ఆస్తికి సంబంధించిన మూడు కాయితాలు ఉంటాయన్నారు. అవి ఒకటి ఒరిజనల్ మిగతా రెండు కలర్ జిరాక్స్ అని అన్నారు. మరి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఏమి ఇచ్చాడో మాకు అయితే తెలియదన్నారు. ఇటువంటి పైసలన్న మాట్లాడిన వెధవ మాటలకి సిగ్గుతో తలవంచుకోకుండా సమర్ధించుకుంటున్నాడు అని అన్నారు. నెల్లూరులో కొత్తరకం ఎగ్జిబిషన్ ఒకటి వచ్చిందన్నారు. పైసలన్నని పరామర్శించడానికి ఎవరు వచ్చినా అన్న పైకి వెళ్లి చూసి రా అక్క పైకెళ్ళి చూసిరా అని పెద్ద అమౌంట్ కోసం నువ్వు ఆశిస్తూ ఈ రోజుటికి నువ్వు నడిపిస్తున్నావు అని అన్నారు. ఇంకోకాయన మంగళం శీను అలియాస్ అనిల్ కుమార్‌ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఏ కార్యక్రమం చేపట్టిన ఆయన పిలవరని అన్నారు. ఎవ్వరు కూడా కనీసం ఆహ్వానం కూడా ఉండదన్నారు. అది ఆయన బతుకు అని అన్నారు. అతన్ని జిల్లా నుంచి తరిమేశారని జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరకు పోయి పేరు చివర తోకలా పీఏసీ అని ఒక పదవి ఇచ్చారన్నారు. ఇతన్ని ఒక కార్యక్రమానికి కూడా ఆహ్వానం ఉండదు అని అన్నారు. కనీసం వారం రోజుల క్రితం జరిగినటువంటి రాజశేఖర్‌రెడ్డి జన్మదినానికి కూడా పిలుపు రాలేదన్నారు. అది నీ బ్రతుకని విమర్శించారు. నువ్వు కూడా వచ్చి ప్రభాకర్‌రెడ్డిపైన ప్రశాంతమ్మ పైన మాట్లాడుతున్నావంటే ఇంతకన్నా దిగజారుడు తనం లేదన్నారు. అనిల్ నువ్వు ఎన్ని సార్లు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి చేతులు కట్టుకొని సంచులు తెచ్చుకుని ఉన్నావు మర్చిపోయావా అని ఎద్దేవ చేశారు. మాటకొకసారి డబ్బున్నోడు డబ్బున్నోడు అని మాట్లాడటం సమంజసం కాదన్నారు. వేమిరెడ్డి తను సంపాదించిన సంపాదనలో పేదలకి ఖర్చు పెడుతు న్నారు అని అన్నారు. మీలాగా ప్రజా సంక్షేమ నిధులు దోచుకొని నా దగ్గర ఏమి లేదు, పిల్లలకి ఫీజు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నాను అని చెప్పడం కాదు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిస్థితి పది మందికి సేవ చేయడంలో ముందుంటారని అన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయాలు భ్రష్టు పట్టిస్తున్నది ఎవరో జిల్లా ప్రజలందరికి తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు నాగమణి, అస్మమైనుద్దిన్, దేవరకొండ సుజాత, నాయకులు గోగుల నాగరాజు, దేవరకొండ అశోక్, మైనార్టీ నాయకులు హాజీ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో కక్షసాధింపులుండవ్..
# తప్పు చేస్తే ఫలితం అనుభవించాల్సిందే

**- పాత సినిమాల్లో రాజనాల పాత్రకు మించి జగన్‌రెడ్డి విలనిజం : ఎమ్మెల్యే**



**నెల్లూరు, జులై 14, ప్రభాతవార్త -వైద్యం** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి. కానీ వైసీపీ తీరుతో రాజకీయాలు రోడ్డున పడుతున్నాయి. జగన్‌మో హన్‌రెడ్డి చాలా దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారన్నారు. పాత సినిమాల్లో రాజనాల విలన్ పాత్రలు పోషించేవారు.. విలన్ పాత్రలో అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడే వారు. నిజ జీవితంలో జగన్‌రెడ్డి ఆయన్ని మరిపిస్తున్నారు. జగన్ జమానాలో మంత్రిగా వెలగబెట్టిన పేర్ని నాని ఈ రోజు వినియోగిస్తున్న భాష చాలా జుగుప్సాకరంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌బాబును ఒరేయ్, తురేయ్ అని సంభోదిస్తూ ఒళ్లు కొవ్వెక్కి ప్రవర్తిస్తున్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం  చేసినా జగన్‌మోహన్‌రెడ్డి అండ్ బ్యాచ్‌కు సిగ్గు రావడం లేదు. వల్లభనేని వంశీ జైలుకెళ్లి బతుకు జీవుడా అంటూ బయటకు వచ్చారు.. అయినా వైసీపీ నేతల్లో మార్పు కరువైందన్నారు. శాసనసభలో సీఎంగా తమ సభ్యులకు జగన్‌మోహన్‌రెడ్డి స్క్రిప్ట్ ఇచ్చి చదివించారు. అక్షరం పొల్లుపోయినా ఒప్పుకోని పరిస్థితి. అప్పట్లో వైసీపీ ఎంపీగాఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డిపై స్క్రిప్ట్ రాసిచ్చి చదవమంటే ఒక సభ్యుడు ఒప్పుకోలేదన్నారు. ఈ రోజు పేర్ని నాని లాంటివారు జగన్‌రెడ్డి స్క్రిప్ట్ చదివిస్తూ ఘోరగా మాట్లాడుతున్నారన్నారు. ఒంట్లో అంత కొవ్వు ఎందుకు ఎక్కిందో అని ఎద్దేవ చేశారు. చంద్రబాబునాయుడి వయస్సును ఉద్దేశించి 76 ఏళ్లని హేళనగా మాట్లాడారు. ఆయనతో సమానంగా రామతీర్థం కొండ ఎక్కుతారా అలిపిరి మెట్టు ఎక్కుతారా, అలిపిరి బ్లాస్ట్ పెరిగిన తర్వాత కూడా ధైర్యంగా కొండపైకి వెళ్లొచ్చి హీరోగా నిలిచారు. చావు అంచుల దాకా వెళ్లొచ్చినా చంద్రబాబునాయుడిలో ధైర్యం ఎక్కడా సడలలేదు. వైసీపీ అరాచక రాజ్యంలో అనుపర్తిలో పర్యటనను అడ్డుకుంటే 7 కిలో మీటర్లు నడిచారు. ఆయనతో సమానంగా పోలీసులు నడవలేకపోయారు. చంద్రబాబు నాయుడు పేరు చెబితేనే పేర్ని నాని లాంటి వాళ్లు వణికే పరిస్థితి. సంతకం పెట్టాలంటేనే గడగడ వణికి పోతూ 57 ఏళ్లకే ముసలోడ్ని అయిపోయానని బాధ్యతలను కొడుకుని అప్పగించిన నానికి చంద్రబాబు నాయుడి గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది. విజనరీ, సబ్జెక్టు, కష్టపడేతత్వం ఇలా ఏ అంశంలోనైనా మా నాయకుడితో మీ జగన్‌రెడ్డి సరితూగగలడా. చంద్రబాబు నాయుడు దేశానికి ఒక రోల్ మోడల్.. ఐటీ అభివృద్దిలో చంద్రబాబునాయుడి పాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొగిడారంటే ఆయన స్థాయి ఏంటో అర్థమవుతుంది. జగన్‌రెడ్డి రాజకీయ జీవితమంతా రక్త చరిత్రే.. చిన్నాయన మర్డర్.. తల్లి, చెల్లి గెంటివేత.. సొంత చెల్లెళ్లే ఆయనతో పోరాటం సాగిస్తున్న పరిస్థితి. మా కూటమి నాయకులను ఒరేయ్, తురేయ్ అంటున్న పేర్ని నానికి, వైసీపీకి అసలు ఏమైందో అర్థం కాని పరిస్థితి. పేర్ని నాని నుంచి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి వరకు జగన్‌రెడ్డి స్క్రిప్ట్‌తో నడుస్తూ రాష్ట్రాన్ని అరాచకంగా మార్చే కుట్రలో ఉన్నారు. ఒక వ్యక్తిని చంపుతామని బెదిరించినా హత్యాయత్నం కేసు పెట్టి బొక్కలోకి తోయమని చట్టం చెబుతోంది. రప్పా రప్పా నరుకుతామని ఒక సారి, రాత్రి నరికేసి పొద్దున పరామర్శకు వెళ్లాలని మరో సారి రెచ్చగొట్టేలా వ్యవహారించిన వైసీపీ నాయకులకు కూడా ఆ చట్టం వర్తింపచేయాలన్నారు. గంగమ్మ జాతరలో పొట్టేళ్ల తలలను నరికినట్టు రఫా రఫా నరికేస్తామంటే సమర్థించిన వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. రప్పా రప్పా పేరుతో బూతు దర్శకుడు వర్మతో సినిమా తీయించి తనలోని విలనిజాన్ని చూపించుకోవాలని జగన్ రెడ్డికి హితవు పలుకుతున్నాం అన్నారు. ప్రస్తుత రాజకీయాలు జరుగుతున్న విధానం చూస్తుంటే మేం పొలిటికల్ లీడర్లమని చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సి వస్తోందన్నారు. రాజకీయ నాయకులంటే జ్రలు ఒక దురాభిప్రాయానికి వెళ్లే పరిస్థితి తెచ్చారు. దేశానికి ప్రధానమంత్రులు, రాష్ట్ర పతులు, రాష్ట్రానికి సీఎంలను అందించిన ప్రాంతం నుంచి జగన్ రెడ్డి లాంటి వ్యక్తిని చూడాల్సిరావడం చాలా దురదృష్టకరపరిణామం అన్నారు. వల్లభనేని, కొడాలిని రెచ్చగొట్టి జైళ్లకు పంపి కృష్ణా జిల్లాలో రాజ్యాన్ని కొడుక్కి అప్పగించాలనే కుట్రలో పేర్నినాని ఉన్నట్టున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం ఏమి చేయగలమో ఆలోచించాలి, కానీ సాక్షిని చూస్తే ఈ రాష్ట్రం నాశనమైపోవాలని కోరుకున్నట్టుగా ఉంది. ప్రజాస్వామ్యంలో ఇది సరికాదన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి రియలైజ్ అయ్యి పేర్ని నానితో క్షమాపణ చెప్పించి, వ్యాఖ్యలను ఉపసంహారిం చుకోవాలన్నారు. పేర్ని నాని వాడిన ప్రతి పథం జగన్‌రెడ్డి నోటి వెంట వచ్చిందిగానే ప్రజలు భావిస్తున్నారు. ఆయనతో క్షమాపణ చెప్పించకపోతే వైసీపీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి. కూటమి పాలనలో రాజకీయ కక్ష సాధింపులు ఉండవ్.. తప్పులు చేసిన వారిని మాత్రం చట్టం వదిలిపెట్టదు అన్నారు. ఈ విషయంలో పేర్ని నాని అయినా, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అయినా, మరొకరు అయినా ఒకటే. వైసీపీ నేతలే రొచ్చుగుంటలో దిగి కెలుక్కుని జైలుకు పోయే ప్రయత్నంలో ఉన్నట్టు కనిపిస్తోంది. రాత్రి నరికేసి పొద్దున పోయి పరామర్శించి రావాలని, వైసీపీ శ్రేణులను రెచ్చగొడుతున్న పేర్ని నాని లాంటి వారి విషయంలో పోలీసులు సీరియస్‌గా వ్యవహారించాలని కోరుతున్నాను.

# అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**వింజమూరు, జులై 14, ప్రభాతవార్త** వింజమూరు తహశీల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మాణం అవుతున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అందులో భాగంగానే వింజమూరులో నిర్మాణం అవుతున్న అన్నా క్యాంటీన్ భవనం త్వరలో పూర్తి చేసుకుని ఉపయోగంలోకి రానుందని తెలిపారు. ఈ నిర్మాణం పూర్తి కాగానే అనేక మంది పేద ప్రజలకు కార్మికులకు మూడు పూటలా భోజనం వసతి కల్పించేందుకు వీలవుతుందని తెలిపారు. పేదవానికి గుప్పెడు మెతుకులు అందిస్తే ఎంతో పుణ్యం అని ఆ పుణ్యకార్యంగా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు వీటిపై దృష్టి సారించారన్నారు. ఈ క్యాంటీన్లను పారదర్శకంగా నిర్వహించే పేద ప్రజలకు కార్మికులకు పెట్టే విధంగా నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు చల్లా శ్రీనివాసులు యాదవ్, ఆనంగి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, గురజాల వాసు నాయుడు, ఎమ్మెస్ నాయుడు, కేవస్ నాయుడు, తిరుపతి ఆచారి, పి.మాల్యాద్రి, డి.శ్రీనివాసులురెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఆశీస్సులతో సుపరిపాలనలో తొలి అడుగు



వింజమూరు, జులై 14, ప్రభాతవార్త ప్రజా ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రతి గడపను ఎక్కుతూ జరిగిన మంచిని వివరిస్తున్నామని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బుక్కాపురం పంచాయతీ చంద్రపడియ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల నాయకత్వంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీల సారథ్యంలో జరిగింది. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం ౖభుత్వం గత ఏడాది కాలంలో ప్రవేశపెట్టి సంక్షేమ అభివీద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. అక్క చెల్లెమ్మలు ఆడపడుచులు, వృద్దులు, వికలాంగులు, దయాలసిస్ వ్యాధిగ్రస్తులు, ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వంతో వృద్దులకు, వితంతువులకు రూ.4వేలు పింఛన్ అందుతుందని, అదే విధంగా వికలాంగులకు రూ.6వేలు, దయాలసిస్ వ్యాఆధిగ్రస్తులకు రూ.15వేలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మా ఇంట పెద్దన్నయ్యగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు శ్రీ నారా లోకేష్‌బాబు తల్లికి వందనం ద్వారా మా బిడ్డలకు రూ.13వేల రూపాయలు అందజేసి మాకు అన్నయ్యగా మా బిడ్డలకు మామయ్యగా నిలిచారన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాజకీయాలకు రాకముందే కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందించి ప్రజా సేవకుదయ్యారని దీవెనలు అందించారు. ఉదయగిరి నియోకవర్గం అభివృద్ధి కోసం అలు పెరగని పోరాట యోధుడని, అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. గ్రామ ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తూ నాయకుల వెంట నడిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, కో క్లస్టర్, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, చల్లా శ్రీనివాసులు యాదవ్, కే.శ్రీనివాసులు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, ఎర్ర వెంకటేశ్వర్లు, చాట్ల కృష్ణారెడ్డి, కాటం రమణారెడ్డి, వసంతరావు, ఆనంద్, మహేష్, ఉప్పరపల్లి బాలకృష్ణ, కొమ్మలపాటి శ్రీను, బాలకృష్ణ, పల్లా నారాయణ, పల్లా పుల్లయ్య, మన్యం సుబ్బరాయుడు, బిల్లు పార్టీ వెంకయ్య, కొంపల్లి వెంకట నారాయణ, దారపునేని శ్రీనివాసులు, మన్యం సుబ్బయ్య, వేణుగంటి నాగేశ్వరరావు, కామినేని లక్ష్మీనారాయణ, ఎస్కే షరీఫ్ తదితరులు ఉన్నారు.

# సంక్రాతిపల్లిలో జోరుగా సుపరిపాలనలో తోలిఅడుగు



**సంక్రాంతివల్లి(రాపూరు), జూలై14ప్రభాతవార్త** మండలంలోని సంక్రాతిపల్లి గ్రామంలో సోమవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలతో పెంచలకోన దేవస్దానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో యువనాయుడు చెన్ను అశోక్ రెడ్డి, రాపూరు సోసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డిలు జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్నలతో కలసి సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు పంచాయితీలోని తానంచర్ల, పోకూరుపల్లి, సంక్రాంతిపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి ఏడాది కాలంలో వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ఆయా గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగష్టు 15నుండి రాష్టంలోని మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు వారుచెప్పారు.  నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, అకిలివలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి,దేసు బాస్కర రెడ్డి,నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి, కూనిపోగు కన్నయ్య, చింకర్ల రామయ్య, హరనాధ్, మందాటి చంద్ర మోహన్, యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య, జనసేన నాయకురాలు కోండాపురం కస్తూరి తదితరులున్నారు.

# ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుంది

**- ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి పై దాడి తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ పాలనకు నిదర్శనం**

**- పోలీసుల వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి శ్రేణులు**



నెల్లూరు రూరల్, జూలై 14, ప్రభాతవార్త  ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుందని వైసిపి మాజీ మంత్రి, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ పాలనకు నిదర్శనమని వైసిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం నెల్లూరు సిటీ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, వైసిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆనం విజయ కుమార్ రెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ  ఈవీఎం ల ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే  రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని అన్నారు. ప్రశాంతమ్మ కోవూరులో గెలిచి ఏడాది కాలం అయినప్పటికీ ఒక్కసారి కూడా తాను ఆమెను ఎక్కడా ఒక్క మాట కూడా అనలేదు అన్నారు. నామీద ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రశాంతమ్మ ఇష్టం వచ్చినట్లు మాట్లాడిందన్నారు. ఈమధ్య ప్రెస్ మీట్ పెట్టి అప్పుల్లో, పర్సంటేజీల్లో, లంచాల్లో ప్రసన్న కుమార్ రెడ్డి పీజీ చేశాడు అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తిగతంగా తనపై ఆరోపణలు చేసిందన్నారు. అప్పులు తీసుకోకుండా ఈ కాలంలో ఎవరున్నారు. స్వయానా మీ భర్త కూడా అప్పులు చేస్తున్నారని మాతో చెప్పారు మరి నామీద ఇటువంటి విమర్శలు ఎందుకు చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తాను కొన్ని వాస్తవాలు మాట్లాడారని ప్రశాంతి రెడ్డిపై ఎక్కడా తాను వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు. తనను చంపాలని 200 మంది టీడీపీ గుండాలను పంపి, తన ఇల్లును ఎమ్మెల్యే  ప్రశాంతి రెడ్డి ధ్వంసం చేయించిందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, వైసిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డిలు మాట్లాడుతూ అధికారంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయాల్లోకి వచ్చినప్పుడు విమర్శలు సహజమని, విమర్శలు చేసినప్పుడు తిరిగి విమర్శించాలే తప్ప దాడుల సంస్కృతి సరికాదన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంకార ధోరణితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యవహరించడం సరికాదన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కుటుంబమని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డిని చంపేయాలని వారి ఇంటి పై దాడి చేసి వారి మాతృమూర్తిని భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. వ్యక్తిగత విమర్శలు అనేవి మహిళలనే కాదు పురుషులను కూడా బాధ పెడతాయి. రాజకీయాల్లో పురుషులైనా, మహిళలైనా ఎవరైనా ఒకటే రాజకీయాల్లో అన్ని కుటుంబాలకి అభిమానులు ఉంటారు. అలాగని ఇలాంటి దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తే అది చాలా దూరం వెళుతుందని అన్నారు. ఈ దాడి పై వేమిరెడ్డి దంపతులు బాధ్యత తీసుకోవాలని ఎద్దేవా చేసారు.

**అలాగే నెల్లూరు సిటీ వైసిపి ఇంచార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడిని చూసి రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడ ఎప్పుడు ఇలాంటి దాడి జరగ లేదని ఈ దాడి గురించి ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై మారణాయుధాలతో దాడికి తెగబడడం చూస్తే ఆయనను హతమార్చేందుకే ఈ దాడి జరిగిందని ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు, వారి ఇళ్లపై దాడులు చేస్తూ  టిడిపి నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంకా నాలుగేళ్ళ ఈ కూటమి పాలనలో  ఎలాంటి దుష్ట సంస్కృతిని చూస్తామోనని ప్రజలు కూటమినేతల తీరును అసహ్యించుకుంటున్నారని అన్నారు. 7వ తేది దాడి జరిగితే 8వ తేదీ ఫిర్యాదు ఇస్తే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదన్నారు. తర్వాత ఎఫ్ఐఆర్ కట్టినప్పటికీ, గుర్తు తెలియని వ్యక్తులు ఈ దాడికి పాల్పడ్డారు అని పోలీసులు పేర్కొనడం దుర్మార్గమన్నారు. సీసీ కెమెరా ఫుటేజ్, ఫోటోలతో సహా అన్ని ఆధారాలు పోలీసులకు సమర్పిస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు ఒకటే గుర్తుపెట్టుకోవాలన్నారు. అధికారంలో ఉన్నాము కదా ఏది చేసినా చెల్లుబాటవుతుంది అనుకుంటే, అది వారి అవివేకమేనన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలను ఎవ్వరు ప్రశ్నించినా వారిపై ఈ విధంగా అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారులు కూడా ఒకసారి ఆలోచించాలన్నారు. గతంలో టిడిపి కార్యాలయం పై వల్లభనేని వంశీ దాడిని ప్రోత్సహించారని ఆయనపై కేసు నమోదు చేసి నాలుగు నెలలు రిమాండ్‌కు పంపారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ కేసుకు సంబంధించి కూటమి నేతలకు అలాంటి పరిస్థితులే ఎదురవుతాయన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలకు రాబోయే రోజుల్లో వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈరోజు ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి దాడికి సంబంధించి పోలీసులు నమోదు చేసిన కేసు విషయమై కలెక్టర్ని కలిసి అన్ని విషయాలు చెప్పడం జరిగిందన్నారు. వారు ఎస్పితో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారని తెలిపారు. న్యాయం జరగని పక్షంలో వైఎస్ఆర్సిపి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేసి న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి వీరు చలపతి, నెల్లూరు నగర అధ్యక్షుడు బొబ్బలి శ్రీనివాస్ యాదవ్ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిద్దిక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేనాటి కోటేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మహేష్, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి చీదుల కిషన్, అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జోనల్ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరి, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు జయ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ సహాయం



**కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గిరిజన కాలనీలో గోల్కొండ మునయ్య, గోల్కొండ వెంకాయమ్మ గిరిజన కుటుంబం గౌరవరం వద్ద చేపలగుంట వద్ద పనిచేసుకుని జీవిస్తుంటారు. చేపల గుంట వద్ద పనికి వెళ్లిన సమయంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. వారికి వంటిమీద కట్టుబట్టలు తప్ప ఏమీ మిగలలేదు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు చింతం బాబుల్‌రెడ్డి, గిరిజన కార్యకర్త ఇండ్ల సురేంద్రలు కావలి రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇవ్వడం జరిగింది. కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్‌యాదవ్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్‌బృందం గౌరవం గిరిజన కాలనీకి వెళ్లి తక్షణ సహాయంగా జిల్లా రెడ్‌క్రాస్ అందించిన వంటపాత్రల సెట్, కావలి రెడ్‌క్రాస్ ద్వారా నూతన దుస్తుల కిట్, జెనిగర్ల మనోహర్‌యాదవ్ స్వంత నిధులతో 25 కిలోల బియ్యం బస్తా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జనిగర్ల మనోహర్ యాదవ్ మాట్లాడారు. ప్రస్తుతం కొంత సామాగ్రిని తక్షణ సహాయంగా అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అందచేయడం జరిగిందని, తదుపరి రెడ్‌క్రాస్ సభ్యుల సహకారంతో మరికొంత సామాగ్రిని అందచేయడం జరుగుతుందన్నారు. అగ్నిప్రమాద సమాచారం అందించగానే తమకు వంటపాత్రల సెట్ పంపిన జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ చామర్తి జనార్ధన్‌రాజుకు, అగ్నిప్రమాద సమాచారం అందించిన వారికి ధన్యవాదాలుతెలిపారు. ఎక్కడైనా ఇటువంటి అగ్నిప్రమా దాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యం జరిగినపుడు కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలోని రెడ్‌క్రాస్‌కు సమాచారం అందిస్తే తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి. రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు బీద లక్ష్మానంద, బెజవాడ ప్రస న్నకుమార్  పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే దగుమాటికి ఘనస్వాగతం పలికి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి కావలి నియోజకవర్గంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరారు. శ్రీరాముని గొప్పతనం గురించి ఎమ్మెల్యే దగుమాటి వివరించడం జరిగింది. ఆలయ కమిటి సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# వంగల్లు చెరువులో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



సంగం జులై 14 ప్రభాతవార్త సంగం మండలం వంగల్లు గ్రామంలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి పి శ్రీనివాసులు ( 50) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించి పోస్టు మార్టరంకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కనపర్తి తల్లి మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది



కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త కావలి పట్టణం 23వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్ తల్లి సోమవారం స్వర్గస్తులైనారు. ఆమె మృతిపట్ల కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరారు. వారికి ప్రగాఢసానుభూతిని తెలిపారు.

# కంప్లైంట్ ఇచ్చాం చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ప్రసన్న**



**నెల్లూరు కలెక్టరేట్, జులై 14, ప్రభాతవార్త** తనది తన ఇంటిపై దాడి చేసిన వారి వివరాలను కంప్లైంట్ రూపంగా అధికారులకు అందించామని దానిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో కలెక్టర్ ఓ ఆనంద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఇంటి పై దాడి జరిగిన ఏడవ తేదీ రాత్రి ఇంటికి వచ్చిన డీఎస్పి నెల్లూరు నగర నాలుగవ పట్టణం ఎస్హెచ్ఓ ఇతర పోలీస్ సిబ్బంది సమక్షంలో నేను ఇంటిపై జరిగిన ఫిర్యాది విషయమై ఫిర్యాదు చేశానన్నారు ఆ ఫిర్యాదులోనే దాడి జరిగిన వారి పేర్లను వివరించానన్నారు ఎస్ పి కార్యాలయంలో కలిసి రాత్రి ఇచ్చిన కంప్లైంట్‌ను రిజిస్టర్ చేయించమని అభ్యర్థించడం జరిగిందన్నారు. అయినా ఫలితం కనిపించక ఎస్‌పి ఎస్‌పి హెచ్ఓ కంప్లైంట్ యొక్క కాపీని రిజిస్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగిందన్నారు అదే సమయంలో కంప్లైంట్ కాపీని నా సెల్ ఫోన్ నుండి వాట్సప్ ద్వారా ఎస్పీ ఏ ఎస్ పి డి ఎస్ పి ఎస్ హెచ్ ఓ తదితరులకు పంపడం జరిగిందన్నారు. దాడి జరిగిన తర్వాత మాకు అప్పటివరకు లభ్యమైనటువంటి కొన్ని వీడియోల ఆధారంగా 7వ తేదీ రాత్రి మా ఇంటిపై జరిగిన దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నటువంటి వారిలో ప్రస్తుతానికి కొందరిని గుర్తించగలిగామన్నారు కోడూరు కమలాకర్ రెడ్డి దువ్వూరు కళ్యాణ్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంత మల్లారెడ్డి పెనుబల్లి కృష్ణ చైతన్య కొల్లు సుధాకర్ రెడ్డి సాయి తేజ బెల్లంకొండ విజయ్ కుమార్ ఇంకా అనేకమంది ఉన్నారని వారిని గుర్తించవలసి ఉందన్నారు ప్రశాంతి రెడ్డి కొన్ని ప్రెస్ మీట్ లలో మాట్లాడిన దాన్నిబట్టి ఆమె దాడికి సూత్రధారని తెలుస్తుంది అన్నారు 12వ తేదీ రాష్ట్ర డిజిపి ఐజి కు కూడా రిజిస్టర్ పోస్టు ద్వారా నా ఫిర్యాదును పంపాను అన్నారు ఏడవ తేదీ దాడి జరగగా 12వ తేదీ వరకు కంప్లైంట్ పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు 12వ తేదీ నా కంప్లైంట్లు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 125 2025 గా రిజిస్టర్ చేసినారు అన్నారు కానీ కంప్లైంట్ లో తెలిపినటువంటి అనుమాదితులని ఎవరిని చేర్చకుండా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులని ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు ఎఫ్ ఐ ఆర్ ఆలస్యానికి కేసు రిస్కు ఉన్నందువల్ల ఎంక్వయిరీ చేస్తున్నామని పేర్కొన్నారు వాస్తవానికి ఈ కేసులో ఎఫ్ఐఆర్ చేయడానికి ముందు క్రిమినరీ ఎంక్వయిరీ అనేది చట్టపకారం ఒప్పందమే కాదు ఉద్దేశపూర్వకంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇతర అనుచరులతో కుమ్మక్కై కేసు రిజిస్టర్ చేయడం ఆలస్యం చేయడమే కాక కంప్లైంట్ లో తెలియపరిచిన అనుమానితులను ఎఫ్ఐఎల్ లో చేర్చకుండా ఎఫ్ఐఆర్ లో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు అని పేర్కొనడం పోలీస్ వారు పైన తెలిపిన అనుమానులతో అనుమానితులతో కుంభకై చట్టాన్ని ఉల్లంఘించడమే కాక విధి నిర్వాహణలో ఏకపక్షంగా వ్యవహరించి కేసులు నీరుగార్చే విధంగా వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు చట్ట వ్యతిరేక సంబంధిత పోలీసు వారిపై చర్యలు తీసుకుంటూ తదుపరి నేను ఇచ్చిన కంప్లైంట్ ప్రకారం నా ఇంటి మీదకు దాడి చేయించి నన్ను చంపించాలనే ఉద్దేశంతో అనుచరులను నామీద కు నా ఇంటి మీదకు దాడికి పంపిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను వారి పేర్లను వారి ఆదేశాలతో నా ఇంటి మీద దాడి చేసిన వారిని ఎఫ్ ఐ ఆర్ లో నమోదు పరిచి వారిపై హత్యాయత్నంతో పాటు చట్టమైన చట్టపరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను అని ఆయన కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ మోసగాళ్లపై ఎస్పీకి ఫిర్యాదు



**నెల్లూరు క్రైమ్, జులై 14, ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్‌కు వినతి పత్రం అందచేశారు. నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొంతమంది మోసగాళ్లు ప్రవేశించి ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అమ్మకాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, కె. దనేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాసులు జిల్లా నాయకులు జే. అవినాష్, ఎం. రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా జామాయిల్ కర్ర కొట్టివేత



**అనుమసముద్రంపేట, జులై 14, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని జమ్మవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిఐటి అటాచ్‌మెంట్‌లో ఉన్న అగ్రి గోల్డ్ సంస్థకఉ చెందిన భూముల్లో మినగల్లు గ్రామానికి చెందిన రమణారెడ్డి అక్రమంగా జామాయిల్ కర్రను కొట్టి అమ్ముకుంటున్నాడని ఆసంస్థ పూర్వపు ఏజెంట్లు కస్టమర్ల సంఘం సోమవారం ఏఎస్‌పేట తహసిల్దార్ అనిల్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎంతో మంది ఆ సంస్థలో డబ్బు కట్టి నష్టపోయారని  ప్రస్తుతం ఆ భూములు సిఐటి అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని ఆ భూములు అమ్మి ప్రభుత్వం గతంలో డబ్బును కట్టిన  కస్టమర్లకు, ఏజెంట్లకు న్యాయమం చేస్తారని భావిస్తున్నామని ఇలాంటి తరుణంలో దొంగచాటుగా కొందరు అక్రమంగా కర్రలు కొట్టి అమ్ముకుంటున్నారని ఇలాగే ఊరుకుంటే స్థలాలు కూడా కబ్జా చేసే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి అక్రమార్కుడిని విచారించి అతను సొమ్ము చేసుకున్న నగదును రికవరీ చేసి సిఐటికి అప్పగించి అగ్రి గోల్డ్ బాధితులను ఆదుకోవాలని వారు కోరారు.  అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు జమీర్‌భాష, చౌడయ్య, మౌలాలి , ఏజెంట్లు, కస్టమర్లు పాల్గొన్నారు.

# ఇండోసోల్ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి



**కందుకూరు, జులై 14, ప్రభాతవార్త** ఇండోసోల్ మా కొద్దు- పంట పొలాలే మాకు ముద్దు అంటూ రైతు సంఘం, రైతు కూలీ, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు లోని సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా జరిగింది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సీపీఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. పచ్చిన పంట పొలాలు, సముద్ర తీరం, సంవత్సరంలో మూడు పంటలు పండే భూములను మేము సెంటు కూడా ఇవ్వము, అవసరమైతే మా ప్రాణాలైనా ఇస్తాం కానీ భూములను వదిలే ప్రసక్తే లేదని గ్రామ సభలో తీర్మానం చేశారు. జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. ఎంతటి పోరాటానికైనా వెనకాడబోమని, ఇండోసోల్ కంపెనీ వారే కరేడు ను వదిలి వెనక్కి పోవాలని రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు అంటున్న రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. 85 శాతం ప్రజలు భూములు ఇవ్వమని, ఇండోసోల్‌ను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా వ్యతిరేకిస్తుంటే, ప్రభుత్వ రాజ్యాంగబద్ధంగా మెజార్టీని పరిగణలోకి తీసుకుని కరేడును వదిలి వెనక్కి పోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్, సీఐటీయు నాయకులు ఎస్ఏ గౌస్ భాషా, సంఘ నాయకులు మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కి వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కరేడు గ్రామ సభలో ప్రజలు తెలిపిన అభిప్రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రభుత్వం చర్చించిన తర్వాత ఆ విషయాలను ప్రజలకు తెలుపుతామని, ప్రజా సంఘాల నాయకులకు మీటింగ్ వేసి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య, మురళి, కత్తి సుజాత, రవి, వీసం విజయ్, మోహన్, నాంచార్లు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కావలి యువ క్రికెటర్ భార్గవ్‌కు ఎపియల్‌లో చోటు



కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త ఆంధ్ర ప్రీమియర్‌లీగ్ (ఎపియల్)లో కావలి పట్టణం నుండి యువక్రికెటర్ భార్గవ్ మహేష్‌కు చోటు లభించింది. ఈ ఏడాది జరగనున్న ఎపియల్ కోసం భార్గవ్ మహేష్‌ను కాకినాడ కింగ్స్‌జట్టు కొనుగోలు చేయడం జరిగింది. గత ఏడాది అండర్ 19 రాష్ట్రస్థాయి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన భార్గవ్ ప్రస్తుతం అండ్ 19 జోన్స్ మ్యాచ్‌లలో ఆడుతూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. భార్గవ్ మహేష్ కావలి క్రికెట్ అకాడమి (కెసిఎ)లో కోచ్ రాజశేఖర్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. ఎపియల్ వంటి ప్రతిష్ఠాత్మక లీగ్‌లో భార్గవ్‌కు అవకాశం లభించడం కావలి పట్టణానికే గర్వకారణమని పలువురు క్రికెటర్లతోపాటు జనసేన సీనియర్ నాయకులు సిద్ధు సోమవారం అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**కావలిరూరల్, జులై 14 ప్రభాతవార్త** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపేమరకు అమరావతి, గుంటూరు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం ఆదేశాలమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతునందని రాష్ట్రపెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు, కావలి తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. నేడు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాలో సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చికెన్ డ్రైనేజి నీరు రోడ్డుపైకి వస్తున్నాయంటు ఫిర్యాదు



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని లైలా కాన్వెంట్ వీధిలోకి వెళ్ళే దారిలో చికెన్ వేస్తు నీరు డ్రైనేజి ద్వారా రోడ్డుపైకి వచ్చి దుర్గందమైన వాసన వస్తుందని కడివేటి హరిరెడ్డి,12 వవార్డు ఇంచార్జి సోల్లేటి ప్రభాకర్ కమీషనర్‌కి ఫిర్యాదు చేశారు. నీరు దుర్గంధమైన వాసన వస్తుండడంతో ప్రజలు ఆరోడ్డుపైన వెళ్ళలేక పోతున్నారని వారు కమీషనర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ దారిలో చిన్ని పిల్లల హాస్పటల్ కూడా వుందని హాస్పటల్‌కి వచ్చిన వారు వాసన భరించలేక నానా అవస్థలు పడుతున్నారని వారు కమీషనర్‌కి విన్నవించారు. చుట్టుపక్కల ఇండ్ల వారు దుర్గంధమైన వాసనకు వుండలేక పోతున్నారని వారు తెలిపారు. వెంటనే స్పందించిన కమీషనర్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం : జిల్లా యస్.పి జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, జులై 14, ప్రభాతవార్త :** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి118 ఫిర్యాదులు అందాయి. ఈ పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసుఅధికారులను ఎస్ పిజి కృష్ణ కాంత్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలసమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఆయన స్వయంగా మాట్లాడివారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...** నెల్లూరు టౌన్ పొదలకూరు రోడ్‌లో బాల రవి తేజ అనే వ్యక్తి ఒక ఆఫీస్ పెట్టి ఫిలిప్పిన్స్‌లో డాక్టర్ సీట్లు ఇప్పిస్తానని చెప్పినట్లు, దర్గామిట్ట పరిధికి చెందిన వ్యక్తి యొక్క కుమారైకు సీటు ఇప్పిస్తానని నమ్మించి 17 లక్షల తీసుకుని స్టూడెంట్ వీసా ఇప్పించకుండా, విజిటింగ్ వీసా ఇప్పించి మోసం చేశాడని, నగదు అడుగుతుంటే అసలు స్పందించడం లేదని, విచారించి న్యాయం చేయాలని విన్నవించారు. సంతపేట పరిధికి చెందిన వ్యక్తి యొక్క కుమార్తెకు విదేశాలలో సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, మున్వర్, అతని అల్లుడు ఇంతియాజ్ కుమార్తె సబీనా కలిసి నెల్లూరు టౌన్‌లో ఒక ఆఫీసు పెట్టుకొని విదేశాలకు పంపుతున్నట్లు, లజ్జంబర్ అనే దేశానికి పంపిస్తానని నమ్మించి రూ. 6 లక్షల నగదు తీసుకొని, 17 నెలల నుండి విదేశాలకు పంపకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన వ్యక్తి వద్ద, కావలి టౌన్ పరిధికి చెందినటువంటి దేవరకొండ సుధీర్ అనే వ్యక్తి లక్షకు మూడు లక్షలు పాత నోట్లు ఇస్తానని నమ్మించి 50 లక్షలు నగదు తీసుకొని, పాత నోట్లు ఇవ్వకుండా, తన నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని, మోసపోయామని విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఉమెన్ పిఎస్ డిఎస్పి చెంచురామారావు,ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి,వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు,కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భౌతిక దాడులపై మాట్లాడే నైతిక అర్హత

### - ప్రసన్నకి లేదు తువ్వర ప్రవీణ్ కుమార్



**కొడవలూరు, జులై 14, ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గ మహిళ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్ర శాంతి రెడ్డి పై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆ యన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నేతలపై అనేక దాడు లు చేసిన సంస్కృతి ప్రసన్న కుమార్ రెడ్డి, నీ అనుచరులది కాదా అని విమర్శించారు. ఎమ్మెల్యే చెప్పిన విధానాల ప్రకారంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అవినీతి రహిత, వివాదాస్పద ఉండకూడదు అందర్నీ కలిసికట్టుగా కలుపుకుని పోవాలని ఆమె ఆలోచనతో నడుచుకుంటున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలో మొట్ట మొదటిగా మహిళ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 54,600 ఓట్లు మెజార్టీతో గెలవడంతో జీర్ణించుకోలేక వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తున్నావ్, ఇకనైనా వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని ఆయన తెలిపారు.

## సమస్యలపై అర్జీలు తహసిల్దార్



**కొడవలూరు, జులై 14, ప్రభాతవార్త:** మండల ప్రజలు సోమవారం జరిగే ప్రజావేదిక పరిష్కార కార్యక్రమానికి పాల్గొని స్థానిక తహసిల్దార్ కె. స్ఫూ ర్తి రెడ్డికి అర్జీలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు వన్ బి, అడంగల్, ఇంటిస్థలాలు, పలుసమస్యలపై అర్జీలు వచ్చినవి వాటిపై గ్రామ రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్వరగా నూతన రేషన్ కార్డులు పొందే లబ్ధిదారులు తప్పిదాల ఉన్నవారు గ్రామ సచివాలయాల్లో ఆన్లైన్లో నమోదు చేసుకుని ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి తదుపరి గ్రామ రెవెన్యూ అధికారులకు తెలిపి తెలియ పరచాలన్నారు. అనంతరం వీఆర్వోలతో సమావేశం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో కూడా ప్రజా వేదిక లో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, ఆర్ఐ హైమావతి, ఏపీఎం కృష్ణవేణి, హౌసింగ్ ఏఈ ముక్తార్ భాష, విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, ఇరిగేషన్ ఏ ఈ సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ భూషణమ్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## విధులకు అకౌంటెంట్ డుమ్మా ఏపీఎంకు వినతి పత్రం



**విడవలూరు, జులై 14, ప్రభాతవార్త:** మండలంలో సంఘ మిత్ర కార్యాలయంలో కొన్ని ఏళ్ల నుండి నుండి పనిచేస్తున్న అకౌంటెంట్ జి.పద్మజ నెలకు రెండు రోజులు మాత్రమే విధులకు హాజరు కావడం జరుగుతుంది. పొదుపు గ్రూపు సభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీనియర్ టిడిపి నాయకులు పొన్నలూరు పురంధర్ రెడ్డి సోమవారం ప్రజావేదిక పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఏపీఎం వెంకమ్మకు వినత పత్రం అందజేశారు. ఈ మాట్లాడుతూ సకాలంలో పొదుపు సభ్యులకు అందుబాటులో లేని అకౌం టుపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలపై ర్యాలీ



**కొడవలూరు, జులై 14, ప్రభాతవార్త:** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై ప్రసన్న అనుచిత వాక్యాలు మాట్లాడడం సరికాదని మండలం టిడిపి నాయకులు భారీ ఎత్తున మహిళలతో నినాదాలు చేస్తూ జడ్పీ హైస్కూల్ నుండి నార్త్ రాజుపాలెం సెంటర్ వరకు ర్యాలీ చేసి కొవ్వొత్తులతో మనోహరం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు, టిడిపి నాయకులు కరకట్ట మల్లికార్జున్ మాట్లాడుతూ ఒక మహిళ ఎమ్మెల్యేను అనుచిత వ్యాఖ్యలు పద్ధతి కాదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకుల పై కేసులు నమోదు, దాడులు చేయించిన ఘనత ఎవరిదంటే ప్రసన్న కుమార్ రెడ్డికె దక్కిందని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒక మహిళ అని చూడకుండా హేళలం చేసి మాట్లాడడం రాజకీయంలో సరైన విధానం కాదన్నారు. కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్, కన్స్ట్రక్షన్ ద్వారా పేద ప్రజలను ఆదుకున్న కుటుంబం వి పి ఆర్ దే అని తెలిపారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇలా ఎన్నో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల ముందు తీసుకొస్తున్నారు. అలాంటి వారిపై తప్పుడు ప్రచారాలు చేయడం, కచ్చితంగా ప్రసన్నను అరెస్టు చేయాలని మహిళలు పెద్ద ఎత్తున డౌన్ డౌన్ అంటూ నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గ్రంథాలయం చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర నాయుడు, యల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, తువ్వారా ప్రవీణ్ కుమార్, బండి కిరణ్ కుమార్, మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, నీటి శాఖ గండవరం బిట్టు 2 అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జొన్న శివకుమార్, మహిళ నాయకురాలు మల్లి లక్ష్మి, ఇందూరుపల్లి హైమావతి, కోవూరు వెంకీ, నక్క వెంకట రమణయ్య, పంది శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై మాలేపాటిని కలిసిన నాయకులు, ప్రజలు



**దగదర్తి, జులై 14, ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడుని ఆయన స్వగృహం నందు ఆయా పంచాయతీల ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం కలిశారు. పంచాయతీలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు తొలగింపులపై పట్టాదారు పాస్ పుస్తకాలలోని అవకతవకలను గురించి, పింఛన్ల మంజూరుకై లబ్ధిదారులు ఆయనకు అభ్యర్థనలు అందించారు. సత్వరం వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రవీంద్రనాయుడు హామీ ఇవ్వడం జరిగింది. వీరితో పాటు మండల పార్టీ నాయకులు మాలేపాటి సుధాకర్ కంచర్ల కృష్ణ, పేపాల సూరిబాబు, వట్టిగుంట గోపాల్, ముప్పాల వెంకటేశ్వర్లు, వర్ధినేని కృష్ణ, బత్తల ఏడుకొండలు, దుండిగం పంచాయతీ నుండి కోనంకి శివయ్య, చెన్నూరు పంచాయతీ పి.రమణమ్మ, అంకబాబు, శ్రీనయ్య, వెంకటరావు, తడకలూరు పంచాయతీ నుండి పెళ్లూరు వెంకటేశ్వర్లు ఆత్మకూరు శ్రీకాంత్, తురిమెర్ల పంచాయతీ నుండి అల్లం రమేష్ హరిబ్రహ్మ, పెద్దపుతేడు పంచాయతీ నుంచి గోపాలయ్య, లింగాలపాడు గ్రామం నుండి ఎం.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎలమంచిపాడు పంచాయతీ పరంధామయ్య, రవి రంగసముద్రం నుండి ప్రభాకర్ పెద్ద సంఖ్యలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంది

### - రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు - వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి



**కోవూరు జులై 14 ప్రభాతవార్త** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి తెలిపారు. రామగుండం నుంచి సరఫరా అయిన యూరియాను పడుగు పాడు రేక్ పాయింట్ వద్ద సోమవారం, కోవూరు సహాయ వ్యవ సాయ సంచాలకులు జి.అనితతో కలిసి సత్యవాణి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన రెండు నెలల కాలంలో జిల్లాలోని రైతులకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం 2600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చెరిందని మంగళవారం మరో 1300 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి, ఇతర పంటలు సుమారుగా 1,50,000 హెక్టార్లలో సాగులో ఉన్నట్టు ఆమె వివరించారు. పంటలకు అవసరమైన ఎరువుల ప్రణాళికను సిద్ధం చేసి, ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజ న్‌లో వేసిన పంటలకు 47,588 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందన్నారు. కోవూరు, నెల్లూ_రు వ్యవసాయ డివిజన్‌ల పరిధిలో వరి పైరు చిరు పొట్ట దశకు చేరుకుంటుందని, కావలి ఆత్మకూరు, పొదలకూరు డివిజన్ పరిధిలో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న యూరియాను రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహకారం సంఘాల(సొసైటీల) ద్వారా పంపిణీకి పంపబడిందని వివరించారు. రైతు సోదరులు ఎకరాకు 4 నుండి 5 బస్తాల యూరియా వాడుతుండడం వల్ల తెగుళ్ల పెరిగే అవకాశముందని, అంతే కాకుండా సాగు ఖర్చు అధికమవుతుందని, అంతే కాకుండా సాగు ఖర్చు అధికమవుతుందని, అలాగే సూక్ష్మపోషక లోపాల వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గుతాయని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. అదే విధంగా చిరుపొట్ట దశలో ఎకరాకు కనీసం 25 కిలోల పొటాష్ ఎరువు తప్పనిసరిగా వాడాలని రైతులకు సూచించారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు అందించాలి



**సైదాపురం, జులై 14, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందించేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. సైదాపురంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులతో సోమవారం ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటామని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రాప్, అన్నదాత సుఖీభవ పథకాలపై ఆమె వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలి



**సైదాపురం, జులై 14, ప్రభాతవార్త** సర్క్యులర్ 12, 14ను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా గౌరవ అధ్యక్షులు డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. సర్క్యులర్ 12, 14ను రద్దు చేయాలని మం డల కేంద్రమైన సైదాపురంలో ఎర్ర జెండాలు చేతపట్టుకుని సోమవారం బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి తహశీల్దార్ సుభద్ర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాల వారు 40 రకాల వృత్తులతో పని చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని, గడిచిన ఆరు సంవత్సరాలుగా భవన నిర్మాణ రంగం ఉపాధి కోల్పోయి కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆయన తెలిపారు. సర్క్యులర్ 12, 14ను రద్దు చేసి సంక్షేమ బోర్డును యధావిధిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పని చేస్తున్న భవన కార్మికులు ప్రమాదవశాత్తు మృతిచెందింతే ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రక టించాలని, సహజ మరణం చెందిన కార్మికుడికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చెంగలరావు దేగా శ్రీనివాసులు, నవకోటి, మహంకాళి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు చెరువును కాపాడండి



**ఆత్మకూరు,జులై14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు ఆయకట్టు రైతులు ఆత్మకూరు రెవన్యూ డివిజనల్ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సామల రాయమ్య జానకమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ 2006లో డిగ్రీ కళాశాల నిమిత్తం ప్రభుత్వం నుండి సర్వేనెంబర్ 581, 1901లో 15 ఎకరాల స్థలాన్ని పొందారు. ఈ 19 సంవత్సరాల నుంచి డిగ్రీ కళాశాల నిర్మాణాలకు ఈ స్థలాన్ని వినియోగంచలేదు. 2012లో డిగ్రీ కళాశాల నిర్మాణం జరపలేదని రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని తిరిగి స్వాధీనంచేసుకునేందుకు ప్రయత్నించగా హైకోర్టులో స్టే పొందారని, ఏమైందో ఏమో తెలియదు కానీ 2024 సెప్టెంబర్‌లో ఈ స్టేను ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ ఈ కేసును ఉపసంహరించుకున్నారన్నారు. ఆతర్వాత ఆత్మకూరు చెరువు నుంచి శిల్టును తోలేందుకు అనుమతి పొంది నియమాలకు విరుద్ధంగా పెద్ద అలుగు సమీపంలో సుమారు 50ఎకరాల విస్తీర్ణంలో 10అడుగలకు మంచి గొయ్యలు తీసి సుమారు 500తుమ్మచెట్లను ధ్వంసం చేసి ఈ కళాశాలకు కేటాయించిన స్థలంలోకి మట్టిని తరలించారు. ఈమట్టి తరలింపు వలన భవిష్యత్తులో ఆత్మకూరు చెరువులో నీరు నిండాల్సిన ప్రదేశంలో నిలబడక పెద్ద అలుగు సమీపంలోకి వచ్చి చేరుతుందని కొంతమంది నీటి పారుదల శాఖకు సంబంధించిన వారు తెలిపారు. కమర్షియల్ వినియోగానికి చెరువుమట్టిని తరలించేందుకు రెవెన్యూ శాఖ అనుమతి పొందిన తర్వాత మైనింగ్ వారికి సీనరీ చార్జెస్ చెల్లించి ఆతర్వాత ఇరిగేషన్ శాఖకు చెల్లించాల్సిన ఫీజుల చెల్లించి ప్రభుత్వం ఆదేశించిన పద్ధతుల ప్రకారమే తరలించాలి. కానీ నియమ నిబంధనలతో ఏమాత్రం పాటించకఉండా సిల్ట్‌ను తరలించకఉండా మట్టిని తరలిస్తూ సుమారు 2లక్షల క్యూబిక్ మీటర్ల మట్టికి నాలుగు కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా చెల్లించని పరిస్థితి ఏర్పడిందని సాక్ష్యాలతో ఆర్‌డిఒకు వివరించారు.ఆర్‌డిఒ బి.పావని స్పందించి ఇరిగేషన్ అధికారులను పిలిచి మొత్తం పరిస్థితిని రెండుమూడు రోజుల్లో నివేదిక తయారు చేసి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చరనయలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కౌలురైతు జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, ఆత్మ కూరు మండల రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణమోహన్, శ్రీనివాసులురెడ్డి, బ్రహ్మారెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, దశరథరామిరెడ్డి, వనం నాగరాజు, ఆర్‌సి వెంకటేశ్వర్లు, హాజరత్తమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రతిష్టత్మాకంగా వైస్సార్సీపీ సమావేశం

**బిట్రగుంట జులై 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలులో ఏడాదిక్రితం సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత తొలిసారిగా కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బోగోలు లో మంగళవారం విస్తృతంగా మండల పార్టీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశాన్ని మండలపార్టీ ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తోంది. కొంతకాలంగా నిశ్శబ్దంగా ఉన్న పార్టీ శ్రేణులను సమయాత్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి సమీకరణ చేస్తున్నారు.దీంతో పార్టీ శ్రేణులలో ఉత్సాహం నెలకొంది. ఇటీవల మండలస్థాయి నేతలకు జిల్లా స్థాయి లో పదవులు ఇవ్వడం తో వారిపైన ఈ బాధ్యతలు పెట్టారు. ఈ సమావేశం విజయవంతం అయితే పార్టీ లో నూతన ఉత్సాహం తెచ్చినట్లవుతుంది.

## బిఎల్‌ఒలకు ఒక్కరోజు శిక్షణ



**జలదంకి,జులై14,ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం బూత్‌లెవల్ అధికారులకు ఒక్కరోజు శిక్షణాకార్యక్రమం జరిగింది. శిక్షణాదికారి ఇఆర్ఒ ఎ మురళి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వశ్ఛ ఓటర్ల జాబిత తయారి,పాటించవలసిన నిభందనలు,మెళుకవలు తీసుకోవలసిన జాగ్రత్తల గూర్తి కూలంకుషంగ వివరించారు. భారత ఎన్నికల కమీషన్ వారి ఆదేశాలు వంటివాటిని తెలియజేశారు అనంతరం హాజరైన బిఎల్‌ఒలకు శిక్షణకు సంబందించి ఆన్‌లైన్ పరీక్షలు చేపట్టారు.పాల్గొన్న 47మంది బిఎల్‌ఒలు ఉత్తీర్ణులు కాగ వారికి సర్టిఫికేట్లు అందజేశారు ఈకార్యక్రమంలో ఎఇఆర్ఒ అయిన తహసిల్‌దార్ ప్రమీళ,శిక్షకులు వ్యవహరించిన ఎఎస్ఒలు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాన్ని ప్రారంబించేల చర్యలు చేపట్టండి



**వరికుంటపాడు, జులై 14, ప్రభాతవార్త :** ఎన్నో సంవత్సరాలుగ ఎంతోమంది విద్యార్థులకు నీడను కల్పించిన వరికుంటపాడు బిసి బాలుర వసతిగృ హాన్ని తిరిగి ప్రారంబించేల చర్యలు తీసుకోవాలని కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమణి శ్రీపూజకు వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ కోరారు.సోమవారం కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వరికుంటపాడు గ్రామ సమస్యలపై సర్పంచ్ దలీప్‌కుమార్ సబ్‌కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.వసతిగృహం శిధిలావస్తకు చేరిందన్న సాకుతో మూసివేసే ప్రయత్నంచేస్తున్నారని దీంతో ఎంతోమందివిద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు కాబట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో తిరిగి వసతిగృహాన్ని కొనసాగించాలని కోరారు.అలాగే గ్రామంలో విద్యుత్ సమస్యలు అదికంగ వున్నాయని పరిష్కారానికి కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు.

## రేషన్ కార్డులేమో దండి ; బియ్యమేమోలేవండి



**కలిగిరి, జులై14, ప్రభాతవార్త;** గతంలో ఇంటివద్దకే రేషన్ అని వైసిపి ప్రభుత్వం వాహనాల ద్వారా రేషన్ సరుకులు ఇంటివద్దకే అందజేయగా టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత అందరికీ రేషన్ అందుబాటులో రేషన్ అనేవి దానంతో రేషన్ షాపుల వద్దే రేషన్ అందజేస్తుంది. 60 సంవత్సరాలు దాటిన వారికిమాత్రం ఇంటివద్దనే రేషన్ అందిస్తుంది. ఇంతరవరకు బాగున్నా మండల కేంద్రమైన కలిగిరిలో మాత్రం లబ్దిదారులందరికీ పూర్తిస్థాయిలలో రేషన్ అందడం లేదు. దానితో ముందుగా వచ్చిన వారికి మాత్రమే రేషన్ సరుకులు అందుతుండగా మిగిలిన వారురేషన్ అయిపోయిందనడంతో తిరిగి వెళ్తున్నారు. కారణాలు తెలిసిన అధికారులుసైతం మిన్నకుండి పోతున్నారు. దీనితో ప్రతినెల రేషన్ అందాల్సిన లబ్దిదారులు రేషన్ సరుకులు లేవనడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనికి కారణం మండల కేంద్రమైన కలిగిరి హెడ్‌క్వాటర్‌లో సుమారు 2500వరకు తెల్ల రేషన్‌కార్డులు కలిగిన లబ్ది దారులు ఉన్నారు. వీరందరూ ప్రతినెల 1వ తేదీనండి 15వ తేదీలోగా రేషన్ సరుకులు తీసుకోవలసి ఉంది. కానీ కొందరికి అందడంలేదు. కలిగిరిలో 2500ల రేషన్ కార్డులు ఉన్నా గతంలో అన్ని కార్డులకు కలిగిరి హెడ్ క్వార్టర్‌నుండి పంపిణీ జరిగేది.దీనితో లేటయినా అందరికీ రేషన్ అందేది. కానీ గత ప్రభుత్వంలో కలిగిరిలో ఒక రేషన్ దుకాణం, జిర్రావారిపాళెంలో ఒక రేషన్ దుకాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనితో కలిగిరిలోని 2000లకు పైగా ఉన్న కార్డులను రెండు రేషన్ షాపులకు సమానంగా పంచడంతో కలిగిరిలోని కొన్నికార్డులు 3కిలోమీటర్ల దూరంలో ఉన్న జిర్రావారి పాళెంకి మార్చడమైనది. అయితే కార్డులను బదిలీ చేసినా వాహనాల ద్వారా ఇంటివద్దకే రేషన్ ఇస్తుండడంతో ఇప్పటి వరకూ ఎలాంటి సమస్య రాలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రేషన్ షాపు వద్దకు వెళ్ళి రేషన్ తీసుకోవడంతో సమస్య మొదటికి వచ్చింది. ప్రభుత్వం కూడా అందుబాటులో ఉన్న రేషన్ షాపునుండి సరుకులు తీసుకోవచ్చని చెప్పడంతో కలిగిరిలోని కార్డుల దారులతోపాటు జిర్రావారిపాళెం మార్చిన కలిగిరి కార్డుదారులు, కలిగిరి పక్కనే ఉన్న వెంకనపాలెం కార్డు దారులు కలిగిరిరేషన్ షాపునుండే సరుకులు తీసుకుంటున్నారు. కలిగిరి రేషన్ షాపుకేమో ప్రబుత్వం అధికారుల లెక్కల ప్రకారం 11వందల కార్డు దారులకు ప్రభుత్వం రేషన్‌సరుకులు తోలుతుంది. ఈ సరుకులు మొదటిగా వచ్చిన లబ్దిదారులకే చేరుతుండగా ఆలస్యంగా వచ్చినవారికి రేషన్ అందడంలేదు. ఇదేవిషయం సివిల్ సప్లైయ్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రేషన్ షాపు డీలర్లు ఆరోపిస్తున్నారు. దీనితో గత నాలుగురోజులనుండి కలిగిరి రేషన్ షాపులోలో సరుకులేదని లబ్దిదారులు తగాదాలకు వస్తున్నారని రేషన్ షాపు నిర్వాహకులు ఆరోపిస్తున్నారు.2500ఉన్న కలిగిరిలో మొత్తం 3షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేయాలని లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన మొదటి సంవత్సరం కార్యక్రమంలోబాగంగా కలిగిరికి రాగా తమకు రేషన్ అందడంలేదని జిర్రావారిపాళెం మార్చిన కలిగిరి కార్డులను కలిగిరికి బదిలీ చేయడమే కాకుండా తమకు అందుబాటులో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని తెలియ జేశారు. దీనిపై స్పందించిన కాకర్ల సురేష్ తప్పక న్యాయం చేస్తానని మాట ఇచ్చారు.

## అందరికీ మంచి చేయాలన్నదే టిడిపి ప్రభుత్వ లక్ష్యం



**కలిగిరి, జులై14, ప్రభాతవార్త;** ప్రజలందరికీ మంచి చేయాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా సోమవారం కాకర్ల కలిగిరిలోని పాతూరులో పర్యటించారు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలను స్వయంగా తెలుసుకోవడమేకాకుండా అక్కడకు చేరిన అధికారులకు సమస్యలను చేరవేసి వాటిని వెంటనే తీర్చాలని తెలియజేస్తూ ముందుకు సాగారు.అమ్మకు వందనం, సబ్సిడీ గ్యాస్, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లాంటి ప్రభుత్వం పథకాలు అందుతున్నాయా అంటూ నేరుగా ప్రజలనుండిఅడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ఆగష్టు 15నుండి మహిళలకు ఉచిన బస్ సర్వీస్, ఇల్లులేని ప్రతిఒక్కరికీ ఇంటిస్తలంతోపాటు ప్రభుత్వం కాలనీమంజూరు మంజూరు చేస్తుందని మాట ఇచ్చారు. తల్లికి వందనం రాని తల్లులు ఎవరైనా ఉంటే అధికారులు చర్యలు తీసుకొని వచ్చే విడతలో అందరికీ తల్లికి వందనం డబ్బులు పడేవిదంగా పనిచేయాలన్నారు.ఈసందర్బంగా యంఎల్‌ఎ మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆద్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన అద్భుతంగా జరుగుతుందన్నారు. ఎన్ని ఒడిదుడుకలున్నా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడంలో వీరు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ జరుగుతున్న మేలు వివరించేందుకే ప్రజలవద్దకు స్వయంగా వచ్చి తెలుసుకుంటున్నామన్నారు. అదేవిధంగా అధికారులు, సచివాలయ శిబ్బందికూడా కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల వద్దకు వెళ్లి సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి,సిహెచ్ సుబ్బారెడ్డి, చీమల తాతయ్య, పూసాల వెంగపనాయుడు,నిశ్శంకర సురేష్,కొండపల్లి వెంకట్రావు, కొండపల్లి వెంకటేశ్వర్లు,సిఐ వెంకట నారాయణయంపిడిఒప్రత్యూష,డిప్యూటీ తాసిల్దారు, సచివాలయ శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీర్నకొల్లు పొలాల్లో గుర్తుతెలియని మృత దేహం



**కలిగిరి, జులై14, ప్రభాతవార్త;** కలిగిరి మండలం వీర్నకొల్లు పొలాల్లో గుర్తుతెలియని మృత దేహాన్ని కలిగిరి పోలీసులు కనుగొన్నారు.కలిగిరి యస్ఐ ఉమాశంకర్ తెలిపిన వివరాల ప్రకారం వింజమూరు ,కలిగిరిమద్యలోని వీర్నకల్లు పొలాల్లో సుమారు 30సంత్సరాల వ్యక్తి మృతిచెందినట్లు ఆప్రాంత వాసులద్వారా సమాచారం మేరకు అక్కడికి వెళ్లి తెలుసుకున్నామన్నారు.చేతిపై బొమ్మలు వేసి ఉన్నాయని ఎదైనా గత రాత్రి తాగిన మైకంలో తాగడానికి నీటికోసం ఆప్రాంతానికి వెళ్లి చనిపోయి ఉంటాడేమో అనే అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా మృతదేహాన్ని వైద్యపరీక్షలకు ఆత్మకూరు ప్రభుత్వం వైద్యశాలకు తరలించామని వివరాలు తెలుసుకొనేందుకు సోషల్ మీడియాకు సమాచారం ఇవ్వడం జరిగిందని యస్ఐ తెలిపారు. ఇది ఇలా ఉంటే చనిపోయిన వ్యక్తి ఆదివారం నాగిరెడ్డిపాళెం సెంటరులో తాగి తిరుతున్నట్లు కొందరు చెప్పుకుంటున్నట్లు సమాచారం.

## నన్ను కట్టుబట్టలతో ఇంట్లో నుంచి తరిమికొట్టారు

### - వృద్ధురాలి ఆవేదన



కోవూరు జులై 14 ప్రభాతవార్త : ఆరోగ్యం సరిగా లేక ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చేలోగా తన ఇంట్లోని వస్తువులను బయటపడేసి చిన్నా అనే యువకుడు తన ఇంటిని ఆక్రమించుకున్నాడని కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామానికి చెందిన నెల్లూరు రమణమ్మ సోమవారం గ్రీవెన్స్ డేలో కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో 50 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ స్థలం ఇస్తే తెలుగుదేశం ప్రభు త్వంలో ఇల్లు నిర్మించుకున్నామని , కొడుకు, కూతురు ఇద్దరు చనిపోయారని, తాను ఒక్కదాన్నే ఇంట్లో ఉంటున్నానని, ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పోయి వచ్చేలోగా తన ఇంటిని చిన్నా అనే యువకుడు ఆక్రమిం చుకున్నాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలన్నారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో ప్రస్తుత దినసరి కూలీ 307 రూపాయలు



కోవూరు జులై 14 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ప్రస్తుతం కూలీ 307 రూపాయలకు పెంచడం జరిగిందని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ మృదుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కాలువ పనులు చేసే కూలీలు తప్పనిసరిగా గడ్డితో పాటు మట్టిని కూడా తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనులు చేసే సమయంలో టీఏలు తప్పనిసరిగా ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేయాలన్నారు. టీఏలు వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ పథకం కింద పనులు చేసే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. టీఏలకు పరిశోధనలు చేశారు.

## నమ్మిన భక్తుల యోగక్షేమాల భారం భగవంతుడిదే



కోవూరు జులై 14 ప్రభాతవార్త : తనను నమ్మిన భక్తుల యోగక్షేమాల భారం భగవంతుడిదేనని శ్రీ సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో సోమవారం జగదాంబ తారకేశ్వరల అనుగ్రహంతో భగవాన్ సత్యానంద మహర్షుల వారి దివ్య ఆశీస్సులతో ఆశ్రమ ప్రథమ పీఠాధిపతి బ్రహ్మానంద తీర్థ స్వాముల వారి ఎనిమిదవ ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామి వారి అధ్యక్షతన శ్రీ పురుషోత్తమ స్వామివారి పర్యవేక్షణలో ఆశ్రమ ఆస్థాన పండితులు సంపూర్ణ వాల్మీకి రామాయణం ఆడియోకర్త అయిన కోట రాజశేఖర్ అవధానిచే భాగవత సప్తాహ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పోతన భాగవతంలోని అంబరీషోపాఖ్యానం ఘట్టంను వివరించారు. భగవంతుడు తనను నమ్మిన భక్తుల యోగక్షేమాల భారాన్ని సర్వదా వహిస్తూనే ఉంటారని అంబరీష్యుని ద్వారా భక్తులకు వివరించారు. అవధాని కోట రాజశేఖర్ అవధాని నిర్వహించిన ఈ భాగవత సప్తాహంలోని పలువిషయాలు భక్తులకు ఎంతగానో అలరించాయి.శ్రీరామ తీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, గిరిజా కుమారి, పద్మజ, అధిక సంఖ్యలో భక్తులు ఉన్నారు.

## ఆది పరమేశ్వరులకు పూజలు

**విడవలూరు, జులై 14, ప్రభాతవార్త:** యలగాలమ్మ గుంట, అన్నా రెడ్డిపాలెం పరిధిలో వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వభూలింగేశ్వరస్వామి సోమవారం సందర్భంగా విశేష పూజ నిర్వహించారు. స్వామి వారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, విశేష పూలఅలంకరణ అలంకరించడంతో స్వామివారు భక్తులకు ఆదిపరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తిలకించిపోయారు.భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

